మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 174    ఆదివారం    21 - 12 - 2025    పేజీలు: 8    వెల: 4

## క్రీడాకారులకు ప్రపంచ గుర్తింపు



3లో..

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో

# పాల్గొన్న ముఖ్యమంత్రి

- చెత్త నుంచి సంపద సృష్టింపుపై ప్రత్యక్ష పరిశీలన
- కశింకోటలో పారిశుధ్య కార్మికులతో కలిసి పర్యటన
- చెత్త సేకరణపై ప్రజల అభిప్రాయాల సేకరణ
- రైతులకు ఎరువులు అందిస్తున్న కంపోస్ట్ యూనిట్ సందర్శన





మన గళం, అనకాపల్లి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అనకాపల్లి నియోజ కవర్గం లోని కశింకోటలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన రాష్ట్రం సాధ్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి పారిశుధ్య కార్మికులతో కలిసి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను పరిశీలించారు. చెత్త సేకరణ, వేరు చేయడం, నిర్వహణ వంటి అంశాలపై పారిశుధ్య కార్మికుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ పనిలో ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన సదుపాయాలపై కార్మికులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ఆయన శ్రద్ధగా విన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలను ప్రభుత్వం గౌరవి స్తు ందని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే చెత్త సేకరణ వ్యవస్థపై స్థానిక ప్రజల అభిప్రాయాలను కూడా ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. ఇంటింటి చెత్త వేరు చేయడం, పరిశుభ్రత పాటించడం వల్ల కలిగే ప్రయోజ నాలను ప్రజలకు వివరించారు. పరిశుభ్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించినప్పుడే లక్ష్యం సాధ్యమవుతుందని ఆయ న పేర్కొన్నారు. తదుపరి ముఖ్యమంత్రి కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. 2 లో..



## విదేశాలకు వెళ్లండి కానీ భారత్‌ను

# నిందించవద్దు

- యువ డాక్టర్లకు కేంద్ర మంత్రి జేపీ నడ్డా హితవు
- దేశ వైద్య వ్యవస్థ పూర్తిగా మారింది

మన గళం, యువ డాక్టర్లు స్వేచ్ఛగా విదేశాలకు వెళ్లవచ్చని, అయితే విదేశాలకు వెళ్లే నెపంతో భారత్‌లో వైద్య సౌకర్యాలు సరిగా లేవని దేశంపై నిందలు మోపడం సరికాదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా స్పష్టం చేశారు. లక్నోలోని కింగ్ జార్జి మెడికల్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఉన్న వనరులు, సంస్థలను యువ వైద్యులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి నడ్డా సూచించారు. 2 లో..

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి

# దారుణ హత్య



- దైవదూషణ ఆరోపణలతో దీపూ చంద్ర దాస్‌పై లించింగ్
- ఏడు మందిని అరెస్ట్ చేసిన తాత్కాలిక ప్రభుత్వం

మన గళం డెస్క్ : బంగ్లాదేశ్‌లో హిందూ మతానికి చెందిన 25 ఏళ్ల యువకుడు దీపూ చంద్ర దాస్‌ను దారుణంగా కొట్టి చంపిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. మిమెన్‌సింగ్ నగరంలో చోటుచేసుకున్న ఈ ఘటన మత ఉద్రిక్తతలకు అద్దం పడుతోందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం, దీపూ చంద్ర దాస్ మిమెన్‌సింగ్ సిటీలోని పయనీర్ నిట్ కంపోజిట్ ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అతడు దైవదూషణకు పాల్పడ్డాడన్న ఆరోపణలు ఫ్యాక్టరీ పరిధిలో ప్రచారం కావడంతో అక్కడ ఉద్రిక్త 2 లో..

## నాణ్యతలో లోపం

# తేలితే కఠిన చర్యలు



- అమరజీవి జలధారతో తీర ప్రాంతాలకు తాగునీటి భద్రత
- 7,910 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు
- 35 ఏళ్లకు దాహార్తి తీర్చే లక్ష్యం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మన గళం, తూర్పుగోదావరి జిల్లా : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో జరిగిన "అమరజీవి జలధార" శంకుస్థాపన 2 లో..

## కృపా ప్రాంగణం పున'ప్రతిష్ఠకు

# హాజరైన మంత్రి నారా లోకేష్


- మంగళగిరి ప్రజల సేవలో ఎప్పుడూ ఉంటానని స్పష్టం
- కృపాసమాజం ఆధ్వర్యంలో పునర్నిర్మాణం పూర్తి
- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి
- కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య



మన గళం, మంగళగిరి : మంగళగిరి పట్టణం తెనాలి రోడ్డులో ఉన్న కృపాస మాజం వారి కృపా ప్రాంగణం పున'ప్ర తిష్ఠ ఆరాధన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగమయ్యారు. కృపాసమాజం ఆధ్వర్యం లో కృపా ప్రాంగణాన్ని పునర్నిర్మాణం చేసి తిరిగి ప్రారంభిం చుకోవడం చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, దేవుడు ఒక్కోసారి మనకు పరీక్షలు పెడతాడని, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే ఇస్తాడని అన్నారు. కష్టకాలాల్లో ధైర్యంగా నిలబడా లంటే విశ్వాసం ఎంతో అవసరమని 2 లో..



## అగ్నివీరులకు కేంద్రం శుభవార్త



- బీఎస్ఎఫ్ నియామకాల్లో రిజర్వేషన్ కోటా 50 శాతానికి పెంపు
- కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ

మన గళం, న్యూఢిల్లీ : అగ్నివీరులకు కేంద్ర ప్రభుత్వం కీలక శుభవార్త అందించింది. సరిహద్దు భద్రతా దళం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) నియామకాల్లో అగ్నివీరుల రిజర్వేషన్ కోటాను గణనీయంగా పెంచుతూ కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటివరకు 10 శాతంగా ఉన్న కోటాను 50 శాతానికి పెంచినట్లు ఈ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నిర్ణయంతో మాజీ అగ్నివీరులకు బీఎస్ఎఫ్‌లో ఉద్యోగావకా శాలు విస్తరించనున్నాయి. నోటిఫికేషన్ ప్రకారం, 2 లో..

## అలిపిరి చెక్‌పోస్ట్ భద్రతకు

# ఇండియన్ బ్యాంక్ విరాళం

- లగేజీ స్కానర్ ఏర్పాటు కోసం టీటీడీకి రూ.38 లక్షలు అందజేత

తిరుమల, మన గళం : అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద భక్తుల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేయనున్న సెక్యూరిటీ లగేజీ స్కానర్ కోసం ఇండియన్ బ్యాంక్ టీటీడీకి రూ.37,97,508 విరాళంగా అందిం చింది. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు 2 లో..






## జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు

మన గళం, మంగళగిరి : మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు డైవర్షన్ 2 లో..

## విదేశాలకు వెళ్లండి.. కానీ భారత్‌ను నిందించవద్దు

విదేశాల్లో అవకాశాల కోసం వెళ్లడం తప్పు కాదని, కానీ అలా వెళ్లే సందర్భంలో భారత్‌లో వైద్య సదుపాయాలు లేవని విమర్శించడం సరికాదన్నారు. ఇక్కడే ప్రపంచ స్థాయి వైద్య సంస్థలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ వైద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని కేంద్ర మంత్రి తెలిపారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వైద్య రంగంలో భారీగా పెట్టుబడులు పెరిగాయని, మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని అన్నారు. ప్రజలకు చేరువగా వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) సంస్థల సంఖ్య ఇప్పుడు 23కు చేరిందని మంత్రి నడ్డా వెల్లడించారు. ఇది భారత వైద్య రంగం బలోపేతానికి నిదర్శనమని చెప్పారు. యువ డాక్టర్లు దేశంలో ఉన్న అవకాశాలను గుర్తించి, భారత వైద్య వ్యవస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి





చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చే విధానాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న ప్రక్రియలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్తను కంపోస్ట్‌గా తయారు చేసి రైతులకు ఎరువుల రూపంలో అందించడం వల్ల వ్యవసాయానికి మేలు జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ విధానం పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఖర్చులు తగ్గించడంలో కూడా సహకరిస్తుందని అభిప్రాయ పడ్డారు. కంపోస్ట్ యూనిట్ నిర్వాహకుడితో మాట్లా డిన ముఖ్యమంత్రి, ఇటువంటి కేంద్రాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. చెత్త నిర్వహణను ఆదాయ వనరుగా మార్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మార్గంలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి దారుణ హత్య

వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో తీవ్ర ఆగ్రహానికి గురైన ఓ గుంపు దీపూపై దాడి చేసి, తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. ఆ దాడి కారణంగా అతడు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానికులు తెలిపారు. హత్య అనంతరం దీపూ చంద్ర దాస్ మృతదేహాన్ని ఢాకా–మిమెన్‌సింగ్ హైవే సమీపంలో పడేసి, దానికి నిప్పు పెట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, తన కుమారుడి మృతి విషయం తమకు సోషల్ మీడియా ద్వారా తెలిసిందని దీపూ తండ్రి రవిలాల్ దాస్ వేదనతో తెలిపారు. మతపరమైన ఆరోపణల పేరుతో అమాయకుడిని బలి తీసుకోవడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మానవ హక్కుల సంఘాలు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, బంగ్లాదేశ్ ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి.

## కృపా ప్రాంగణం పున‘ప్రతిష్ఠకు హాజరైన మంత్రి నారా లోకేష్

పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొనే సమస్యలను అధిగమించేందుకు ఆధ్యాత్మిక బలం తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కృపాసమాజం చేపట్టిన పునర్నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రజల సహకారం, ఐక్యత వల్లే ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని చెప్పారు. ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రజలకు శాంతి, ధైర్యం, సమైక్యతను అందిస్తాయని అన్నారు. మతపరమైన విశ్వాసాలు సమాజంలో మంచి మార్పుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా కాకుండా సమాజంగా ముందుకు సాగితేనే ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. పరస్పర గౌరవం, సహనం, సేవాభావంతో ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కృపా ప్రాంగణం పున‘ప్రతిష్ఠ కార్యక్రమం మంగళగిరి పట్టణంలో ఆధ్యాత్మిక



వాతావరణాన్ని మరింత బలపరిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## అగ్నివీరులకు కేంద్రం శుభవార్త

మొదటి దశలో బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ నియామకాల్లో ఖాళీలలో 50 శాతం స్థానాలను మాజీ అగ్నివీరులతో భర్తీ చేయనున్నారు. రెండో దశలో మిగిలిన ఖాళీలకు మాజీ అగ్నివీరులు కాకుండా ఇతర అభ్యర్థులతో (ఇందులో 10 శాతం మాజీ సైనికులు కూడా ఉంటారు) నియామకాలు చేపడతామని కేంద్రం స్పష్టం చేసింది. మొదటి దశలోని కొన్ని నిర్దిష్ట విభాగాల్లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా కూడా నియామకాలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. త్రివిధ దళాల్లో యువతకు అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2022 జూన్‌లో లిఅగ్నిపథ్ పథకంలిను ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద అగ్నివీరులుగా నాలుగేళ్ల సేవ పూర్తి చేసిన యువకులకు అనంతరం కేంద్ర పారామిలిటరీ బలగాల్లో రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు కల్పించే విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో గతంలో అన్ని కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ) ఖాళీలలో 10 శాతం కోటాను మాజీ అగ్నివీరులకు కేటాయించారు. అయితే తాజా నోటిఫికేషన్ ప్రకారం, 50 శాతం రిజర్వేషన్ కోటాను ఇతర కేంద్ర పారామిలిటరీ బలగాలకు కాకుండా కేవలం బీఎస్ఎఫ్ నియామకాల్లో మాత్రమే అమలు చేస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. ప్రస్తుత నిబంధనల మేరకు మాజీ అగ్నివీరులకు శారీరక సామర్థ్య పరీక్ష నుంచి మినహాయింపు కొనసాగుతుండగా, రాత పరీక్షలో మాత్రం వారు తప్పనిసరిగా ఉత్తీర్ణుల కావాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం అగ్నివీరుల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించేదిగా భావిస్తున్నారు.

## నాణ్యతలో లోపం తేలితే కఠిన చర్యలు

కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు శాశ్వత తాగునీటి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. “అమరజీవి జలధార” కార్యక్రమం కింద ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్ల వ్యయంతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాబోయే 35 ఏళ్లలో 1.21 కోట్ల మంది దాహార్తి తీర్చాలని సంకల్పించామని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తీర ప్రాంతాల వెంట నివసించే మత్స్యకార కుటుంబాలకు మేలు చేకూర్చేలా ఎక్కువ శాతం తీర ప్రాంతాలను కలిపే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశామని వివరించారు. 2027 నాటికి పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళు న్నట్లు తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుడు పొట్టి శ్రీరాములు స్మృతిగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు “అమరజీవి జలధార” అనే పేరు పెట్టినట్లు పవన్ కళ్యాణ్ చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో భూగర్భ జలాలు కలుషితమై స్వచ్ఛమైన తాగునీటి కోసం ప్రజలు డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చేందుకే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు. ప్రసంగంలో రాజకీయ అంశాలపై కూడా పవన్ కళ్యాణ్ స్పందించారు. పనులు చేస్తే కాంట్రాక్టర్లను బెదిరిస్తున్న కొందరికి హెచ్చరిక చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమేనని, అయితే అవి నిర్మాణాత్మకంగా ఉండాలన్నారు. గీత దాటితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జల్ జీవన్ మిషన్ కింద వేల కోట్ల నిధులు ఉపయోగపడకుండా మిగిలిపోయాయని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్రంతో చర్చించి ఆ పథకం గడువు పొడిగించేందుకు ఒప్పించామని తెలిపారు. ఈ రోజు రాష్ట్రానికి వేల కోట్ల నిధులు రావడానికి ప్రధాన కారణం గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారమేనని పవన్ కళ్యాణ్ అన్నారు. కేంద్ర సహకారం, ముఖ్యమంత్రి



అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రోడ్ల నిర్మాణం అయినా, అమరజీవి జలధార ద్వారా జరుగుతున్న పనులైనా నాణ్యతలో లోపం తేలితే ఎలాంటి ఉపేక్ష ఉండదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## జగన్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు

రాజకీయాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. మెడికల్ కాలేజీల విషయంలో పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై వైసీపీది ద్వంద్వ వైఖరని, వారి ఎంపీలు ఢిల్లీలో మద్దతుగా సంతకాలు పెట్టి, రాష్ట్రంలో మాత్రం జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో కోడికత్తి, గులకరాయి వంటి డ్రామాలతో ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు ‘కోటి సంతకాలు’ అంటూ మరో కొత్త నాటకం మొదలుపెట్టారని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. ప్రజలు ఇప్పటికే ఈ నాటకాలను గుర్తించి రాజకీయాల నుంచి డైవర్షన్ చేసి ఇంటికి పంపారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారాన్ని అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నా, వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది సున్నా అని మంత్రి సవిత విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.1,550 కోట్ల నిధులతోనే పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి లెక్కలతో వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తారని తెలిపారు.

## అలిపిరి చెక్‌పోస్ట్ భద్రతకు ఇండియన్ బ్యాంక్ విరాళం

కార్యాలయంలో ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ మేనేజర్ ప్రణేశ్ కుమార్, అదనపు ఈవో లిసి.హెచ్. వెంకయ్య చౌదరిలికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎం. సెల్వరాజ్, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఇందిరా, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర పాల్గొన్నారు. భక్తుల రాకపోకలు అధికంగా ఉండే అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద అత్యాధునిక లగేజీ స్కానర్ ఏర్పాటు చేయడం ద్వారా భద్రత మరింత పటిష్టమవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. భక్తుల సౌకర్యం, భద్రతే తమ ప్రధాన లక్ష్యమని




పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. భక్తులు సమర్పించిన కానుకలతో శ్రీవారి హుండీకి ఒక రోజులో రూ.4.31 కోట్ల ఆదాయం లభించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న ఒక్కరోజే 64,729 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, 22,162 మంది భక్తులు తలనీలాలు సమర్పించినట్లు తెలిపారు. భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లతో పాటు దర్శన సౌకర్యాలను మెరుగుపరచడానికి టీటీడీ పలు చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు. అలిపిరి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేయనున్న లగేజీ స్కానర్ భక్తుల భద్రతకు మరింత భరోసా కల్పించనుందని తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు రద్దు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో 'వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు 2025' ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ సుందరయ్య సర్కిల్ లో నగర కార్యదర్శి అంజి అధ్యక్షతన నిరసన తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ గతంలో 2018లో ప్రవేశపెట్టిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా' (హెచ్ ఈసీఐ) బిల్లును, ఇప్పుడు 'వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్' పేరుతో మార్చి యూనియన్ క్యాబినెట్ ఆమోదించడాన్ని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. యూజీసీ, ఏఐసీటీఈ, ఎన్ సీటీఈ వంటి సంస్థల స్థానంలో ' హెచ్ ఈసీఐ వంటి ఒకే నియంత్రణ సంస్థను తీసుకురావడం ద్వారా ఉన్నత విద్యా రంగాన్ని కేంద్రీకరించడమే ఈ బిల్లు లక్ష్యంగా ఉందన్నారు. ఎన్డీఏ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం, ఆర్ఎస్ఎస్ యొక్క మతపరమైన ప్రయోజనాల కోసం విద్యా రంగాన్ని నిరంతరం కేంద్రీకరించడానికి, వాణిజ్యీకరించడానికి, మతతత్వీకరించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ఆమోదం వల్ల భారతదేశంలోని ఉన్నత విద్యా సంస్థల నిధులు, పనితీరులో భారీ మార్పులు వస్తాయి. ఇది సామాన్య విద్యార్థులపై నేరుగా ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యూజీసీని రద్దు చేయడం వల్ల వృత్తి విద్యా కోర్సులు లేని ఉన్నత విద్యా సంస్థల గొంతు నులిమినట్లవుతుందన్నారు. ఇక్కడ నిధులు "గ్రాంట్స్" (అనుదానాలు) నుండి "లోన్ సర్వీసింగ్" (అప్పులు) కు మారుతాయని, దీనివల్ల విద్య అనేది కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండే ఖరీదైన వస్తువుగా మారుతుందని వాపోయారు. ప్రజలు,




మేధావులు, విద్యార్థి సంఘాల నుండి వచ్చిన తీవ్ర విమర్శలను బేఖాతరు చేస్తూ ఈ బిల్లును ఆమోదించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణిని సూచిస్తోందన్నారు. వెంటనే వికసిత్ భారత్ శిక్షా అధీక్షక్ బిల్లు రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు పృథ్వీ, నాయకులు చరణ్, నదీమ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీహార్ సీఎం నితీష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉపయోగించుకొని బీహార్ సీఎం నితీష్ కుమార్ ను సీఎం పదవినుండి తొలగించాలని, అతనిపై కఠినమైన చర్యలు తీసుకొని శిక్షించాలని ఆవాజ్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని పాత బస్తీనందు గల మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌక్ సర్కిల్ లో ధర్నా చేశారు. కార్యక్రమానికి మహిళా సంఘం నగర ఉపాధ్యక్షురాలు డీ బద్రున్నిసా దేశాయ్, ఆవాజ్ నగర ఉపాధ్యక్షులు షేక్ నూర్ వలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామల, అరుణమ్మ, నగర అధ్యక్ష, కార్యదర్శులు రషీదా దేశాయ్, పద్మ, ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ ఎం డి షరీఫ్, ఉపాధ్యక్షులు షేక్ అబ్దుల్లా, ఇలియాస్ మాట్లాడారు. ఎన్డీఏ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్న బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉద్యోగ నియామక పత్రం ఇచ్చే సందర్భంగా ముస్లిం మహిళ డాక్టర్ హిజాబ్ లాగి ఒక వీధి రౌడీ మాదిరిగా వ్యవహారం ఉందని విమర్శించారు. వేలాదిమంది సభికుల ముందు ఎలక్ట్రానిక్, ప్రింట్ జర్నలిస్టుల చూస్తుండగా సీఎం ఇలా వ్యవహరించిన తీరును ప్రతిఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఒక ముఖ్యమంత్రిగా రక్షణ ఉండవలసిన అతని ఈ రకంగా హిజాబు లాగడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. బీహార్ సీఎం నితీష్




కుమార్ ను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించి సీఎం పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు జయమ్మ వేనమ్మా ,ఫాతిమా, చిన్న శాంతమ్మ, నాసిరిన్ భాను, సలీమా బి షమీం, ఆవాజ్ నాయకులు శాలిబాషా, గౌస్ బాషా, షేక్ షా వలి,ఖలీల్ ఖాన్, బాబూ నూర్ బాషా,షబ్బీర్ బాషా ,అబ్దుల్ జబ్బర్, ఫైరోజ్, ఖాజా బాషా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ అవసరం

**- నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణ అవసరం అని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పర్యావరణం - అవకాశాలు అంశంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుండే పర్యావరణంపై అవగాహన కల్పిస్తేనే భవిష్యత్తులో స్వచ్ఛమైన నగరం, ఆరోగ్యకరమైన సమాజం, సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తడి%-%పొడి చెత్త వేర్పాటు, ఘన వ్యర్థాల నిర్వహణ, పునర్వినియోగ విధానాలు, హరిత ఇంధన వినియోగం, వర్షపు నీటి సంగ్రహణ, నీటి శుద్ధి కేంద్రాల ప్రాధాన్యత వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల నుండే పర్యావరణ పరిరక్షణ అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందని అదనపు కమిషనర్



పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడే ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించి, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ మల్లికా బేగం, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

మనగళం,కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 22 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు.

# క్రీడాకారులకు ప్రపంచ గుర్తింపు

**- ఘనంగా రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు ప్రారంభం**
**- 17 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు హాజరు**





మనగళం, కర్నూలు సిటీ : ప్రతిభ చూపిన క్రీడా కారులకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంటుందని కర్నూలు నగర కార్పొరేటర్లు నారాయణరెడ్డి, దండు లక్ష్మీకాంత్ రెడ్డి,నాగలక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. కర్నూలు జిల్లా షూటింగ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో 44 వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ,పురుషుల షూటింగ్ బాల్ పోటీలను రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి జోసఫ్, కర్నూలు జిల్లా ఒలంపిక్స్ సంఘం సీఈవో విజయ్ కుమార్, సెపక్తక్రా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఒలంపిక్స్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్,కెవి సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, కె.డిసిసి మాజీ డైరెక్టర్ రమణారెడ్డి,యువ నాయకుడు హనుమంతు రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో తమకు నచ్చిన క్రీడలో అంకితభావంతో సాధన చేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. అనంతరం లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా కారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. క్రీడా కారులు వివిధ పోటీల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందింటుందన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దడం తోపాటు పతకాలు సాధించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిది అన్నారు. రాష్ట్ర కార్యదర్శి జోసెఫ్ మాట్లాడుతూ 17 జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు పోటీలకు హాజరైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనవరి మొదటి వారంలో మహారాష్ట్ర రాష్ట్రంలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారు అన్నారు. అంతకుముందు అతిథులకు క్రీడాకారులు కవాతు నిర్వహించి గౌరవ అందాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం ప్రతినిధులు రత్నం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలి

**- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి**

మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం, పరిశోధనా దృక్పథాన్ని వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, వినూత్న ఆవిష్కరణలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ను మొత్తం ఏడు థీమ్స్‌తో నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాల స్థాయి ప్రదర్శనలు డిసెంబర్ 16వ తేదీన, మండల స్థాయి ప్రదర్శనలు 17వ తేదీన, జిల్లాస్థాయి ప్రదర్శనలు 20వ తేదీన నిర్వహించామని కలెక్టర్ వివరించారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన 11 మంది విద్యార్థులను ఈ నెల 23వ తేదీన రాష్ట్రస్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్య కూడా విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రశ్నించే మనస్తత్వాన్ని, సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. నేడు విద్యార్థులు రూపొందిస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి పెద్ద ఆవిష్కరణలకు పునాది అవుతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి, వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో ఎక్కువ నిరక్షరాస్యత ఉందని ఇందుమూలంగానే బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి ప్రతి ఒక విద్యార్థికి అవగాహన కల్పించి, చదువు యొక్క ప్రాముఖ్యత తెలియచేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర సమస్యలు ఎదురైనా చదువును మధ్యలో వదులుకోకుండా పట్టుదలతో కొనసాగించాలని విద్యార్థులకు హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కూడా అపారమైన ప్రతిభ ఉందని, సరైన అవకాశాలు, మార్గదర్శనం లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటగలరని కలెక్టర్ స్పష్టం చేశారు.



ముస్తాబు కార్నర్ పాయింట్ ను పరిశీలించిన కలెక్టర్: జిల్లాలో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, సానుకూల అలవాట్లను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా, సమర్థవంతంగా అమలు చేయాలని



కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, సక్రమ ఆహార అలవాట్లు పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ శుభ్రమైన దుస్తులు ధరించడం, చేతులు కడుక్కోవడం, పళ్ల శుభ్రత, జుట్టు పరిశుభ్రత వంటి అంశాలను అలవాటుగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ముస్తాబు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో కలెక్టర్ మొక్కను నాటారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి, ఎల్. సుధాకర్ జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ అధికారి రంగమ్మ, సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ లోకరాజు, ప్రిన్సిపల్ ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : ఎనిమిదవ వేతన సంఘం అమలు వెంటనే చేయాలని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్త డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు జీతభత్యాలు పెన్షన్లు, ఇతర అలవెన్సులు వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 31 తో అమల్లో ఉన్నటువంటి ఏడో వేతన సంఘం గడువు ముగిస్తుందని, నిబంధన ప్రకారం మరొకటి రోజే 2026 జనవరి 1 నుండి 8వ వేతన సంఘం అమలు కావాల్సి ఉంటుందన్నారు. ఆలస్యం అవుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఈ ఏడాది జనవరి మాసంలోనే కేంద్ర క్యాబినెట్ ఆమోదం లభించినప్పటికీ విధి విధానాలని ఖరారు చేసేందుకు 10 మాసాలు పైగా సమయం తీసుకుని నవంబర్లో వాటికి గ్రీన్ సిగ్నల్ రావడం జరిగిందని గుర్తు చేశారు. వేతన కమిషన్ కు 15 నెలల సమయం ఉందని, దీని ప్రకారం కమిషన్ రిపోర్ట్ వచ్చేందుకు 18 నెలలు పడుతుందని తెలుస్తుందన్నారు. 2027 మధ్య వరకు వస్తుందని చెప్పవచ్చు. తర్వాత దానికి మళ్లీ కేంద్రం ఆమోదం అమలకు కాస్త సమయం పట్టొచ్చు అని తెలిపారు. అదే జరిగితే 2028 నుంచి కొత్త వేతన సంఘం సిఫార్సులు అమలులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కమిషన్ అమలు చేసినప్పుడు ప్రభుత్వం అంతకుముందు కాలానికి బకాయిలన్నీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. బేసిక్ పే ఉన్న ఉద్యోగి ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఎంతో నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు సుమారు 80 వేల రూపాయలు బేసిక్ పే ఉన్న ఉద్యోగి ఎనిమిదవ వేతన సంఘం 2026 కాకుండా 2028లో అమలు అయితే అప్పుడు హౌస్ రెంట్ అలవెన్స్ ఎలా



కోల్పోతామో అనుకుంటేనే బాధ కలుగుతుంది అన్నారు. కాబట్టి కేంద్రం వెంటనే కొత్త కమిషన్ అమలు ఆలస్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

# డిసెంబర్ 31వ తేదీ రాత్రి ని కాలరాత్రిగా మార్చుకోకండి

మనగళం, కర్నూలు సిటీ : డిసెంబర్ 31వ తేదీ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలకాలంటూ మద్యం మత్తులో ఆ రాత్రిని కాలరాత్రిగా మార్చుకోవద్దని హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహానాయుడు యువతరాన్ని వేడుకున్నారు. నూతన సంవత్సర వేడుకలంటూ యువతరం మద్యం, డ్రగ్స్ మత్తులో అతివేగంగా వాహనాలు నడుపుతూ హ్యాపీ న్యూఇయర్ అని వెర్రి కేకలు వేస్తూ రోడ్లపై ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 5,000 మంది ఎంతో మంచి భవిష్యత్తు వున్న యువతరం రోడ్డు ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారిపోతున్నారని, వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు నూతన సంవత్సర వేడుకలను మద్యం డ్రగ్స్ మత్తులో కాకుండా తల్లిదండ్రుల దీవెనలతో కుటుంబ సభ్యులు, స్నేహితులకు మిఠాయిలు పంచుకుంటూ తమ ఆలయాలను , ప్రార్థన మందిరాలను సందర్శించి జీవితాలు బాగుండాలని ప్రార్థనలు చేసుకోవచ్చని, ఆ విధంగా నూతన సంవత్సరానికి ఆహ్వానం పలకాలని కోరారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యువ కుమారులను డిసెంబర్ 31వ తేదీ రాత్రి బయటకు వెళ్లకుండా కట్టుదిట్టం చేయాలని కోరారు. కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు జయన్న ఆచారి, శేక్షవలి, హరినాథ్, పరమేష్, రామా నాయుడు, తిమ్మరాజు, టీచర్ రామకృష్ణ,నర్సప్ప, ఆటో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# పది ఉత్తీర్ణత శాతం పెంచాలి

- 361 పాఠశాలలకు మెంటార్ల నియామకం
- వంద రోజుల యాక్షన్ ప్లాన్ ను మెంటార్లు పటిష్ఠంగా అమలు చేయాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి




మనగళం, కర్నూలు సిటీ : పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం పెంచాలని కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి సూచించారు. ఆ దిశగా 361 పాఠశాలలకు 361 మంది అధికారులను మెంటార్లుగా నియమించామని, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను పటిష్ఠంగా అమలు చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం 361 మంది మెంటార్లతో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో 66 శాతం ఉతీర్ణతా శాతం మాత్రమే వచ్చిందని, ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 90 శాతం చేరుకోవాలని తెలిపారు. ఇందుకోసం 361 పాఠశాలలకు జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారుల్లో 361 మందిని ఎంపిక చేసి మెంటార్స్ గా నియమించడం జరిగిందన్నారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను మెంటార్లు పటిష్ఠంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా డ్రాపౌట్ అయిన 1559 మంది 10 వ తరగతి విద్యార్థులను తల్లి తండ్రులతో మాట్లాడి పాఠశాలకు హాజరు అయ్యేలా చూడాలని, వారిని హాస్టల్ లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు టీచర్ల విద్యా బోధన, విద్యార్థుల హాజరు, పిల్లలకు ప్రతి రోజు పరీక్షల నిర్వహణ మీద పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా విద్యార్థులు రాసిన జవాబు పత్రాలను కూడా వెరిఫై చేయాలని, లీప్ యాప్ లో మార్కులను కూడా అప్లోడ్ చేయించాలని కలెక్టర్ మెంటార్ లను ఆదేశించారు. దీర్ఘకాలికంగా గైర్హాజరు అయిన విద్యార్థులు, స్లో లెర్నర్ ల మీద ప్రత్యేక దృష్టి సారించి, వారిలో విశ్వాసం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు పరీక్షలకు భయపడకుండా ధైర్యంగా రాసే విధంగా వారిలో మనోధైర్యం నింపాలన్నారు. ఈ అంశంపై తాను తరచూ సమీక్షలు నిర్వహిస్తానని, పదవ తరగతి లో ఉత్తీర్ణతా శాతం పెంపు బాధ్యత మెంటార్ లదే అని కలెక్టర్ స్పష్టం చేశారు. టెలి కాన్ఫరెన్స్ లో డీ ఈ ఓ ఎల్.సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు, జిల్లా, మండల స్థాయి అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో వైద్య సేవలు అందించాలి



- ప్రభుత్వాసుపత్రి ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీబాయి

మనగళం, కర్నూలు సిటీ : డాక్టర్లు, సిబ్బంది రోగులకు అంకితభావంతో వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాసుపత్రి ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీబాయి సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కొత్తగా ప్రవేశపెట్టిన సదరం న్యూ సాఫ్ట్‌వేర్‌పై ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీబాయి మాట్లాడారు. వైద్య సేవలను మరింత వేగవంతం చేసి, పేషెంట్ డేటా ప్రాసెసింగ్‌ని సమర్థవంతంగా చేయడం లక్ష్యంగా రూపొందించిన ఈ నూతన సాఫ్ట్‌వేర్‌లో పేషెంట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ అప్‌డేషన్, డయగ్నస్టిక్ రిపోర్ట్ అప్‌లోడ్, ఇంటర్–డిపార్ట్‌మెంట్ కమ్యూనికేషన్, రియల్ టైమ్ అప్‌డేట్స్ వంటి అనేక ఆధునిక ఫీచర్లు ఉన్నాయన్నారు. వైద్యులకు సాఫ్ట్‌వేర్‌లో డేటాను ఎలా నమోదు చేయాలి, కేస్ వివరాలను ఎలా అప్‌లోడ్ చేయాలి, రిపోర్ట్స్ జోడించడం, డిపార్ట్‌మెంట్ వారీగా రికార్డు మేనేజ్‌మెంట్, కొత్త ట్రైనింగ్ సిస్టమ్‌లో పేషెంట్ వివరాల సమగ్ర అప్‌డేట్ చేయడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా చూపించారు. నూతన సాఫ్ట్‌వేర్ ప్రవేశంతో పేషెంట్ సేవలు మరింత మెరుగుపడతాయన్నారు. అన్ని విభాగాల వైద్యులు ఒకే ప్లాట్‌ఫామ్‌లో పేషెంట్ హిస్టరీ, రిపోర్టులు, చికిత్స వివరాలను చూసి వెంటనే నిర్ణయాలు తీసుకోవడంలో ఇది అత్యంత సహాయకారి” అని తెలిపారు. వైద్యులు కూడా ఈ సాఫ్ట్‌వేర్ వలన పని తీరు సులభతరం అవుతున్నట్లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విభాగానికి ప్రత్యేక మాడ్యూల్ల పై ప్రదర్శనలు అందించగా, రాబోయే రోజుల్లో అన్ని యూనిట్లలో ఈ నూతన సిస్టమ్‌ను పూర్తిగా అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సీఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ పద్మజ, డిప్యూటీ సీఎస్ ఆర్ ఎమ్ఓ పద్మజ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ బాల, సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ కోఆర్డినేటర్, డా.సురేష్ చాంద్, విభాగపు వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సు




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా న్యాయ అధికార సంస్థ సూచనల మేరకు బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా కర్నూలు వెంకట రమణ కాలనీ లయన్స్ క్లబ్ ఆఫీస్ లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వాలంటీర్ రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ త్రినాథ్ కుమార్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీలోని లైన్స్ క్లబ్ ఆఫ్ కార్యాలయంలో కాలనీ వాసులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను అరికట్టి భారతదేశ అభివృద్ధికి సహకరిద్దామని త్రినాథ్ కుమార్ పిలుపునిచ్చారు. పిల్లలు తమ కాళ్ళపై తాము నిలబడాలంటే మంచి చదువులు చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కనీసం డిగ్రీ చదివి తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. బాల్య వివాహాలు చేసుకుంటే కలిగే నష్టాలను వివరించారు. మీకు తెలిసి బాల్య వివాహాలు జరుగుతుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్15100 కాల్ చేయాలని సూచించారు. అనంతరం పిల్లలచే బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, రిటైర్డ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్, రిటైర్డ్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ రంగనాథ్, డాక్టర్ జయప్రకాష్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివ్యక్తి ఓ మొక్క నాటాలి






మనగళం, కర్నూలు సిటీ : ప్రతి వ్యక్తి కనీసం ఓ మొక్క నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించవచ్చని ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డా. లక్ష్మీబాయి సూచించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగతంతోపాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ నిర్వహన అత్యంత కీలకం అని, సిబ్బంది నిబంధనలు, వేరుచేసే విధానం నిర్వహన విధానాలను ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు. ప్రజలకు అందించే వైద్య సేవల్లో శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరమని అన్నారు. సదరం బ్లాక్ వద్ద వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి ఆమె మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నాగేశ్వరరావు, సీఎస్ఆర్ఎంఓ డా. పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శివబాల, ఆర్ఎంఓ డా.క్లింటన్, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉపాధి చట్టం మార్పునకు వ్యతిరేకంగా నిరసనలు

మనగళం, కర్నూలు సిటీ : పార్లమెంట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్పు చేస్తూ వీబీజీ రామ్ జీ అనే పేరుతో చట్టాన్ని పతకంగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ 22వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో వామపక్షాలు చేపట్టే నిరసన కార్యక్రమం లో జిల్లా ప్రజలు పాల్గొనాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌష్ దేశాయ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం 80 శాతం మంది గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని మార్పునకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆదివారం
21 - 12 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఆధునిక సమాజంలో మనిషి జీవితం అపారమైన వేగంతో ముందుకు సాగుతోంది. పని ఒత్తిళ్లు, లక్ష్యాల కోసం పరుగు, ఆర్థిక భద్రతపై ఆందోళన, సామాజిక పోలికలు ఇవన్నీ కలిసి మనసును నిత్యం అలజడిలోకి నెట్టేస్తున్నాయి. భౌతిక సౌకర్యాలు పెరిగినా, అంతర్గత శాంతి మాత్రం తగ్గిపోతోంది. రోజంతా శరీరం పని చేసినా, మనసుకు విశ్రాంతి దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం మనకు ఒక కీలక సందేశాన్ని ఇస్తోంది. జీవితం అంటే కేవలం సాధనల జాబితా మాత్రమే కాదని, మనసు ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిజమైన ఆనందం సాధ్యమవుతుందన్న సత్యాన్ని ఈ రోజు గుర్తు చేస్తోంది. నిత్యజీవితంలో కొద్దిసేపు అయినా మనల్ని మనమే వినే అవకాశం ఇవ్వకపోతే, లోపల పెరుగుతున్న అలజడి చివరికి పెద్ద సమస్యలుగా మారుతుందన్న హెచ్చరికను ధ్యానం అందిస్తోంది.ధ్యానం అనేది కొంతమంది మాత్రమే చేసే ఆధ్యాత్మిక సాధన అన్న భావన ఇప్పటికీ చాలామందిలో ఉంది. కానీ వాస్తవానికి ఇది ప్రతి ఒక్కరికీ అవసరమైన జీవన నైపుణ్యం. మన ఆలోచనలను గమనించడం, భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, స్పందనకు ముందు ఒక క్షణం ఆలోచించే అలవాటు పెంపొందించుకోవడం ఇవన్నీ ధ్యానం ద్వారా సాధ్యమవుతాయి. కోపం, అసహనం, భయం వంటి భావాలు మన జీవితంలో సహజమే. వాటిని పూర్తిగా తొలగించడం కంటే, అదుపులో ఉంచుకోవడమే అసలు లక్ష్యం. ధ్యానం ఆత్మ నియంత్రణను పెంచి, క్లిష్ట పరిస్థితుల్లోనూ స్థిరంగా ఉండే శక్తిని ఇస్తుంది. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు నిర్ణయాలు స్పష్టంగా ఉంటాయి, సమస్యలు భారంగా అనిపించవు, జీవితంపై దృష్టి మరింత కేంద్రీకృతమవుతుంది.ఈ రోజుల్లో మానసిక ఆరోగ్యం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆందోళన, నిరాశ, నిద్రలేమి, ఒత్తిడి వంటి సమస్యలు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తున్నాయి. మందులు కొంత ఉపశమనం ఇవ్వగలిగినా, జీవనశైలిలో మార్పు లేకపోతే సమస్యలు మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉంటాయి. ఇక్కడే ధ్యానం ప్రాముఖ్యత స్పష్టమవుతుంది. ఇది ఖర్చు లేని, సహజమైన మార్గం. రోజూ కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చుని శ్వాసపై దృష్టి పెట్టడం, వర్తమాన క్షణంలో ఉండే ప్రయత్నం చేయడం ద్వారా మనసు క్రమంగా స్థిరపడుతుంది. దీర్ఘకాలంలో ఇది మానసిక ఆరోగ్యాన్ని బలపరచడమే కాకుండా, శారీరక ఆరోగ్యంపైనా సానుకూల ప్రభావం చూపుతుందన్నది అనేక అధ్యయనాలు సూచిస్తున్న వాస్తవం.వ్యక్తిగత స్థాయిలో మొదలైన ధ్యానం ప్రభావం సమాజం వరకూ విస్తరిస్తుంది. ప్రశాంతమైన మనసులు ఉన్న సమాజంలో అసహనం తగ్గుతుంది, సహనం పెరుగుతుంది, పరస్పర గౌరవం బలపడుతుంది. కుటుంబాల్లో చిన్నచిన్న సమస్యలు పెద్ద గొడవలుగా మారకుండా ఆగిపోతాయి. కార్యాలయాల్లో పని వాతావరణం ఆరోగ్యకరంగా మారి, ఉత్పాదకత పెరుగుతుంది. ప్రపంచ ధ్యాన దినోత్సవం ఒకరోజు పాటించే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ప్రతిరోజూ ఆచరించాల్సిన అలవాటుగా మారాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజమైన అభివృద్ధి ఎత్తైన భవనాల్లో, పెద్ద సంఖ్యల్లో కాదు; ప్రశాంతమైన మనసుల్లోనే మొదలవుతుందన్న సత్యాన్ని ఈ రోజు మనకు బలంగా గుర్తుచేస్తోంది.ఆధునిక సమాజంలో మనిషి జీవితం అపారమైన వేగంతో ముందుకు సాగుతోంది. పని ఒత్తిళ్లు, లక్ష్యాల కోసం పరుగు, ఆర్థిక భద్రతపై ఆందోళన, సామాజిక పోలికలు ఇవన్నీ కలిసి మనసును నిత్యం అలజడిలోకి నెట్టేస్తున్నాయి. భౌతిక సౌకర్యాలు పెరిగినా, అంతర్గత శాంతి మాత్రం తగ్గిపోతోంది. రోజంతా శరీరం పని చేసినా, మనసుకు విశ్రాంతి దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం మనకు ఒక కీలక సందేశాన్ని ఇస్తోంది. జీవితం అంటే కేవలం సాధనల జాబితా మాత్రమే కాదని, మనసు ఆరోగ్యంగా ఉన్నప్పుడే నిజమైన ఆనందం సాధ్యమవుతుందన్న సత్యాన్ని ఈ రోజు గుర్తు చేస్తోంది. నిత్యజీవితంలో కొద్దిసేపు అయినా మనల్ని మనమే వినే అవకాశం ఇవ్వకపోతే, లోపల పెరుగుతున్న అలజడి చివరికి పెద్ద సమస్యలుగా మారుతుందన్న హెచ్చరికను ధ్యానం అందిస్తోంది.ధ్యానం అనేది కొంతమంది మాత్రమే చేసే ఆధ్యాత్మిక సాధన అన్న భావన ఇప్పటికీ చాలామందిలో ఉంది. కానీ వాస్తవానికి ఇది ప్రతి ఒక్కరికీ అవసరమైన జీవన నైపుణ్యం. మన ఆలోచనలను గమనించడం, భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, స్పందనకు ముందు ఒక క్షణం ఆలోచించే అలవాటు పెంపొందించుకోవడం ఇవన్నీ ధ్యానం ద్వారా సాధ్యమవుతాయి. కోపం, అసహనం, భయం వంటి భావాలు మన జీవితంలో సహజమే. వాటిని పూర్తిగా తొలగించడం కంటే, అదుపులో ఉంచుకోవడమే అసలు లక్ష్యం. ధ్యానం ఆత్మ నియంత్రణను పెంచి, క్లిష్ట పరిస్థితుల్లోనూ స్థిరంగా ఉండే శక్తిని ఇస్తుంది. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు నిర్ణయాలు స్పష్టంగా ఉంటాయి, సమస్యలు భారంగా అనిపించవు, జీవితంపై దృష్టి మరింత కేంద్రీకృతమవుతుంది.ఈ రోజుల్లో మానసిక ఆరోగ్యం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆందోళన, నిరాశ, నిద్రలేమి, ఒత్తిడి వంటి సమస్యలు వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తున్నాయి. మందులు కొంత ఉపశమనం ఇవ్వగలిగినా, జీవనశైలిలో మార్పు లేకపోతే సమస్యలు మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉంటాయి. ఇక్కడే ధ్యానం ప్రాముఖ్యత స్పష్టమవుతుంది. ఇది ఖర్చు లేని, సహజమైన మార్గం. రోజూ కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చుని శ్వాసపై దృష్టి పెట్టడం, వర్తమాన క్షణంలో ఉండే ప్రయత్నం చేయడం ద్వారా మనసు క్రమంగా స్థిరపడుతుంది. దీర్ఘకాలంలో ఇది మానసిక ఆరోగ్యాన్ని బలపరచడమే కాకుండా, శారీరక ఆరోగ్యంపైనా సానుకూల ప్రభావం చూపుతుందన్నది అనేక అధ్యయనాలు సూచిస్తున్న వాస్తవం.వ్యక్తిగత స్థాయిలో మొదలైన ధ్యానం ప్రభావం సమాజం వరకూ విస్తరిస్తుంది. ప్రశాంతమైన మనసులు ఉన్న సమాజంలో అసహనం తగ్గుతుంది, సహనం పెరుగుతుంది, పరస్పర గౌరవం బలపడుతుంది. కుటుంబాల్లో చిన్నచిన్న సమస్యలు పెద్ద గొడవలుగా మారకుండా ఆగిపోతాయి. కార్యాలయాల్లో పని వాతావరణం ఆరోగ్యకరంగా మారి, ఉత్పాదకత పెరుగుతుంది. ప్రపంచ ధ్యాన దినోత్సవం ఒకరోజు పాటించే కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ప్రతిరోజూ ఆచరించాల్సిన అలవాటుగా మారాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. నిజమైన అభివృద్ధి ఎత్తైన భవనాల్లో, పెద్ద సంఖ్యల్లో కాదు; ప్రశాంతమైన మనసుల్లోనే మొదలవుతుందన్న సత్యాన్ని ఈ రోజు మనకు బలంగా గుర్తుచేస్తోంది.

## జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్లస్టర్ సమావేశము

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక జివిఆర్ ఉన్నత పాఠశాల నందు క్లస్టర్ ఉపాధ్యాయుల సమావేశము నిర్వహించారు ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు ఆధ్వర్యంలో జరిగింది ఈ మండల స్థాయిలోని, అన్ని గ్రామాల,ఆంగ్ల ఉపాధ్యాయులు, హిందీ ఉపాధ్యాయులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు 180 మంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల నందు 100 రోజుల ప్రణాళిక పై చర్చించి, ఉన్నత పాఠశాలోని పదవ తరగతి విద్యార్థులు సక్రమముగా పాఠశాలకు వచ్చేటట్లు చూసి, వివిధ సబ్జెక్టుల లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి, తీసుకోవలసిన అంశాలపై, చర్చించి 10 తరగతిలో 90 శాతానికి పైగా వచ్చేటట్లు చేయడానికి ప్రణాళికలు తయారు చేయడం జరిగినది . అదేవిధంగా ప్రాథమిక పాఠశాల నందు %ఖీచీ% సర్వే ద్వారా వచ్చిన ఫలితాలపై విశ్లేషణ చేసి విద్యార్థులలో, చదవడం, రాయడం అంకెలు గుర్తించడము వంటి అంశాలపై చర్చించి ఆ విద్యార్థుల్లో పురోగతి సాధించడానికి ప్రణాళికలు రూపొందించారు అలాగే విద్యలో మెరుగైన ఫలితాలకు సలహాలు సూచనలు ఈ సందర్భంగా వారు




తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 1, జె రామ చంద్రుడు,వెంకటగిరి ప్రధానోఉపాధ్యాయుడు బాలేంధరావు, గోరంట్ల ప్రధానోపాధ్యాయుడు పల్లె పుల్లారెడ్డి, గాజుల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

## పెద్ద మల్కాపురం నుండి పసుపుల వరకు బిటి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే కోట్ల



మన గళండోన్ మండలంలోని పెద్ద మల్కాపురం గ్రామం నుంచి పసుపుల గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడంపై గ్రామ సభ ఏర్పాటు చేసుకొని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు మంజూరు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, పి ఎన్ మాధవన్ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. 2016 వ సంవత్సరం గతంలో టిడిపి పట్టణ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ చొరవతో బీసీ జనార్ధన్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బీటీ నాయుడు సహకారంతో చిన్న మల్కాపురం నుండి పెద్ద మల్కాపురం గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడం గ్రామ అభివృద్ధికి దోహదపడింది అని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.అలాగే మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, డోన్ శాసన సభ్యులు జయ సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో పెద్ద మల్కాపురం నుండి పసుపుల గ్రామానికి బిటి రోడ్డు మంజూరు కావడంతో రవాణా సౌకర్యం మెరుగు పడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి ఈ రోడ్లు మంజూరు చేయించిన భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షుడు పటాన్ నూర్ వలి ఖాన్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ గ్రామ సభలో ఖలీల్, కేశాలు, రసీదు, నూర్ భాషా కుంచ మోహన్, కే మధు సిసింద్రీ, భూపాల్, టి రామకృష్ణ డి మదిలేటి కె వెంకటేశ్వర్లు, మలికి రహీం, బషీరు, మహేంద్ర రాజు, రాముడు, రామిరెడ్డి యూసుఫ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు గ్రామం నుంచి పసుపుల గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడంపై గ్రామ సభ ఏర్పాటు చేసుకొని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ రోడ్డు మంజూరు చేసిన ఎన్డీఏ కూటమి

ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, పి ఎన్ మాధవన్ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. 2016 వ సంవత్సరం గతంలో టిడిపి పట్టణా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ చొరవతో బీసీ జనార్దన్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ బీటీ నాయుడు సహకారంతో చిన్న మల్కాపురం నుండి పెద్ద మల్కాపురం గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు కావడం గ్రామ అభివృద్ధికి దోహదపడిందని పేర్కొన్నారు.అలాగే మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, డోన్ శాసనసభ్యులు జయ సూర్యప్రకాశ్ రెడ్డి సహకారంతో పెద్ద మల్కాపురం నుండి పసుపుల గ్రామానికి బిటి రోడ్డు మంజూరు కావడంతో రవాణా సౌకర్యం మెరుగుపడనుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి ఈ రోడ్లు మంజూరు చేయించిన భారతీయ జనతా పార్టీ మైనారిటీ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షుడు పటాన్ నూర్ వలి ఖాన్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ గ్రామ సభలో ఖలీల్, కేశాలు, రసీదు, నూర్ భాషా కుంచ మోహన్, కే మధు సిసింద్రీ, భూపాల్, టి రామకృష్ణ డి మదిలేటి కె వెంకటేశ్వర్లు, మలికి రహీం, బషీరు, మహేంద్ర రాజు, రాముడు, రామిరెడ్డి యూసుఫ్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## పీఎం శ్రీ పథకం కింద ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఆఫ్ రైజింగ్ ఇండియాలో భాగంగా, మండలానికి ఒక ఏపీ మోడల్ స్కూలు, ఒక జిల్లా పరిషత్తు పాఠశాల ఎన్నిక చేయబడినది. అందులో భాగంగా జిల్లా పరిషత్ స్కూల్లో, జి వి ఆర్ ఉన్నత పాఠశాల ఒకటి. ఈ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు విద్యార్థులకు, ఒకేషనల్ ఉపాధ్యాయులకు మరియు బోధనేతర సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు పంపించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే రామచంద్రుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు బోధనేతర సిబ్బందికి అందరికి ఐడెంటి కార్డులు పంపిణీ చేస్తూ, విద్యార్థులందరూ, స్కూల్ యూనిఫామ్ తో పాటు ఐడి కార్డులు ధరించి పాఠశాలకు రావాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీనే పాటి, కృష్ణమూర్తి, ప్రసన్న




జ్యోతి, విజయలక్ష్మి, కిషోర్, గాజుల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం





మనగళం శ్రీశైలం లోకకల్యాణంకోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (20.12. 2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోప చారపూజలు జరిపించబడ్డాయి.

# 23న మెగా జాబ్ మేళా

మనగళం, నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ ) ఆధ్వర్యంలో నంద్యాలలోని నేషనల్ డిగ్రీ కళాశాలలో ఈనెల 23వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

ఈ మెగా జాబ్ మేళాలో ఎన్ఐఐటి%-%యాక్సిస్ బ్యాంక్, స్టార్ టెక్, బ్లూ స్టార్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎం-టార్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ డీఎఫ్ సీ బ్యాంక్ (మణిపాల్), ఆర్బిఎల్%-%ఎన్ఐఐటీ, సీఐఐ%-%ఎంసీసీ విజయవాడ, సువిధ స్టాఫింగ్ సర్వీసెస్, క్యాండీ మాక్స్, యూనికో సాఫ్ట్ సొల్యూషన్స్, క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ ప్రైవేట్ లిమిటెడ్, పుష్కల ఆగ్రోటెక్, టీవీఎస్ టీఎస్, టాటా ఎలక్ట్రానిక్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హెటిరో ల్యాబ్స్, మెడ్‌ప్లస్, హుండాయ్ గ్లోవిస్, నంది గ్రూప్స్, జి.ఆర్. ఇంటర్ కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర 21 ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బి.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసిన అభ్యర్థులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 నుండి 35 సంవత్సరాల అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రెస్యూమ్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. వివరాల కోసం 9551400588, 8297812530 నంబర్లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మనగళం, బనగానపల్లె : బనగానపల్లె పట్టణ శివారులో భానుముక్కల గ్రామం రవలకొండపై వెలిసిన శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రధాన అర్చకుడు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆకు పూజ, తులసి దళాలతో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. భక్తులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సుజాతమ్మ, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి

- జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్





మనగళం, నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం నంద్యాల కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ...ప్రతి నెలా మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోగలమన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని, పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్త తొలగించారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్, అధికారులు, సిబ్బందితో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

# వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా ఏడాదంతా కంటి వైద్య శిబిరం





మన గళం కోడుమూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి బాటలో రాజకీయాల్లో అడుగుపెట్టిన కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ ఎస్ఈసీ సభ్యులు, కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ప్రోత్సాహంతో పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీ నుంచి ఏడాది పాటు నియోజకవర్గంలో కంటి వైద్య శిబిరాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. జగనన్న బాటలో సేవా రాజకీయాలు..కంటి చూపుకు భరోసా.. ప్రతి ఇంటికి వైద్యం అన్న నినాదంతో ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను శనివారం గూడురు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో ఏడాదంతా కంటి వైద్య పరీక్షలు చేసేందుకు వైయస్ జగన్ పుట్టిన రోజు డిసెంబర్ 21న శ్రీకారం చుడుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అధినేత పుట్టినరోజును కేవలం వేడుకగా కాకుండా పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే సేవగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ఈ ఏడాది ప్రారంభమయ్యే ఈ కంటి వెలుగు కార్యక్రమం, వచ్చే ఏడాది జగనన్న పుట్టినరోజు నాటికి వేలాది మందికి చూపును తిరిగి అందించి. వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వాహణకు కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఎంతగానో ప్రోత్సాహం అందించారని, ఈ నెల 18న పార్టీ అధినేత వైయస్ జగన్ గారి చేతుల మీదుగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి సమక్షంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారని తెలిపారు గూడూరు పట్టణం నందు మన అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు కోడుమూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పార్టీలకు, కులమతాలకు అతీతంగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తానని డాక్టర్ ఆదిమూలపు సతీష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మున్సిపల్ చైర్మన్ జె వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పి ఎన్ అస్లాం, లక్ష్మన్న, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి నందకిషోర్, కిషోర్, ఖలీల్, మద్దిలేటి, కోఆప్షన్ నెంబర్ దౌల, కేడీసీసీ మాజీ డైరెక్టర్లు సత్యాలు, రంగడు, రవి ప్రతాప్, అంజి, నాగరాజు, శ్రీను, మధు, వెంకటేష్, ప్రభాకర్, రవి, అంజి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది యొక్క పనితీరును పర్యవేక్షించిన ఎంపీడీవో





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని లద్దగిరి గ్రామం నందు సచివాలయంలో సచివాలయ సిబ్బంది యొక్క పనితీరును పర్యవేక్షణ చేసి వారి యొక్క హాజరును కోడుమూరు ఎంపీడీవో రాముడు పర్యవేక్షించారు అదేవిధంగా సచివాలయం పరిధిలో జరుగుతున్నటువంటి రీ సర్వే అంశాన్ని కూడా పరిశీలించి వారికి సమయపాలన పాటించే విధంగా కార్యాలయాలకు అందుబాటులో ఉండవలసిందిగా తెలియజేశారు ప్రజలందరూ కూడా వారి వారి అవసరాలు పనుల కోసం వచ్చిన వారికి అందుబాటులో ఉండవలసిందిగా సచివాలయ సిబ్బంది ఆదేశించారు అదేవిధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరితో కూడా ప్రతిజ్ఞ చేయించారు తదుపరి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నందు హరిత రాయబారులకు సూచనలు ఇచ్చి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శుభ్రంగా మైంటైన్ చేస్తూ వర్మి కంపోస్టు జనరేట్ చేయడానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులు అదేవిధంగా హరితరాబారులను షెడ్మిత్రను ఆదేశించారు అలాగే లద్దగిరి గ్రామంలో ఉన్నటువంటి బాయ్స్ హాస్టల్ సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో రాబోయే పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించడానికి సూచనలు సలహాలు మార్గం నిర్దేశం చేసి పిల్లలందరితో మాట్లాడి అక్కడ ఉన్నటువంటి ట్యూటరు అదేవిధంగా వాచ్మెన్ వంటమనిషి వారితో కూడా వసతిగృహమును శుభ్రంగా నిర్వహించి పిల్లలకు సకాలంలో రుచికరమైనటువంటి భోజనము వడ్డించి పిల్లలు చదువుకునేటువంటి వాతావరణాన్ని కల్పించవలసిందిగా తెలియజేశారు అదేవిధంగా గోరంట్ల సచివాలయంలో సందర్శించి సచివాలయంలో పెండింగ్లో ఉన్నటువంటి సచివాలయ సర్వేలన్నీ కూడా త్వరగా పూర్తి చేయవలసిందిగా సమయపాలన పాటించవలసిందిగా సంబంధించిన అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం




మనగళం శ్రీశైలం శ్రీ బి.వై. శ్రీనివాసన్, చిత్తూరు వారు ఈ రోజు (20.12.2025) అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,001 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## శ్రీశైల మల్లికార్జునుడికి ఉయ్యాల సేవ



మనగళం శ్రీశైలం లోకకల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (20.12.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

### శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి అన్నప్రసాదానికి భారీ విరాళం



మనగళం శ్రీశైలం శ్రీ కె. శ్రీనివాసులు, హైదరాబాద్ వారు ఈ రోజు (20.12.2025) అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి సి.హెచ్. శ్రీనివాసరెడ్డికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

మనగళం, కర్నూలు క్రైం : ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు మేరకు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా సూచిస్తున్నారు. , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

## శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్





మనగళం శ్రీశైలం ఈ రోజు తెల్లవారుజామున (20-12-2025) శ్రీశైలం దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వద్ద వేద పండితులు భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారి దంపతులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణ మార్గం ద్వారా ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు.మొదటగా ధ్వజస్తంభానికి నమస్కరించి శివ సంకల్పం చేశారు. అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి మహా మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం పంచామృతాలతో శత రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లికా పుష్పాలతో మహా మంగళహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకుల చేత స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం వృద్ధ మల్లికార్జున స్వామి లఘుభిషేకం, సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ త్రిశూల దర్శనం చేసుకున్నారు. తదుపరి కుమారస్వామిని దర్శించుకున్నారు.తదుపరి భారత ఎన్నికల కమిషనర్ శ్రీ జ్ఞానేష్ కుమార్ గారి దంపతులు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు.తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి భారత ఎన్నికల కమిషనర్ గారికి సమర్పించారు.అనంతరం గోకులంలో గోమాత పూజను సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకున్నారు నిర్వహించినారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ వివేక్ యాదవ్ గారు, జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా గారు, జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ కొల్లా బత్తుల కార్తిక్ గారు, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి పంట వేస్తే... ఎంతటి వారైనా చర్యలు తప్పవు

– పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య.





( ఆలూరు మనగళం ):ఆలూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన పత్తికొండ డిఎస్పి వెంకట్రామయ్య. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ మరియు ఎక్సైజ్ సీఐ లలితా దేవి మరియు సిబ్బంది, ఆలూరు ఏడిఏ చంగల్ రాయుడు, చిప్పగిరి మండల తహసిల్దార్ టీజె ఎజాజ్ అహ్మద్ తోపాటు గంజాయి పంట సాగుపై రాబడిన సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం దాడులు నిర్వహించారు. దేగులపాడు గ్రామంలో ఆంజనేయస్వామి దేవుని మాన్యము భూమిలో సర్వే నెంబర్ 176, ముల్లా మహాజిత్ ఇనామ్ భూమి సర్వే నెంబర్ 173 కంది మరియు మిరప పంట పొలములోకి వెళ్ళి పరిశీలించగా గంజాయి మొక్కలు సాగు చేస్తున్నాడు అని తెలిసింది. గంజాయి మొక్కలు తొలగించి పోలీసులు స్వాదీనము చేసుకొన్నారు. గంజాయి వివరాలు ూఎ.చీశీ.176, కంది పంటలో 50 గంజాయి మొక్కలు, మరియు ూఎ.చీశీ.173, మిరప పంటలో 250 గంజాయి మొక్కలు మొత్తం 300 మొక్కలు ఉన్నాయి. ఎండిన గంజాయి ఆకులు, పూలు, విత్తనాలు సుమారు 4.960 కేజీలుగా పోలీసులు నిర్ధారించారు. ఈ రెండు సర్వే నంబరులో గల భూములు దేగులపాడు ఆంజనేయస్వామి మాన్యం మరియ ముల్లా మహాజిత్ ఇనాము కు చెందినవి. ఈ భూములను ముద్దాయి ఊనేబాది శివయ్య గత 04 సం, నుండి కౌలుకు చేస్తున్నాడు. ముద్దాయి వివరాలు ఊనేది శివయ్య, తండ్రి ఉనేబాధి వన్నూరప్ప అని తెలిపారు. గంజాయి పంట సాగు చేస్తున్న ముద్దాయి శివయ్య పరారిలో ఉన్నట్లు డిఎస్పి తెలిపారు. అనంతరం దర్యాప్తులో నిజ నిజాలు వెల్లడిస్తామని తెలిపారు.

## 2026లో పసిడి ధరలు ఆకాశమే హద్దు..



హైదరాబాద్ డిసెంబర్ 20, మనగళం : 2026లో బంగారం ధరలు ఎంత పెరుగుతాయో ఊహకందని స్థాయికి చేరే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థ గోల్డ్‌మన్ సాక్స్ విడుదల చేసిన తాజా నివేదిక వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పాల్గొన్న పెట్టుబడిదారుల్లో 70 శాతం మంది వచ్చే ఏడాదిలో కూడా పసిడి ధరలు మరింత ఎగబాకుతాయని స్పష్టంగా అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, ద్రవ్యోల్బణ భయాలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత ఆశ్రయంగా భావిస్తున్నారని నివేదిక పేర్కొంది.గోల్డ్‌మన్ సాక్స్ అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 900 మంది అగ్రశ్రేణి పెట్టుబడిదారుల అభిప్రాయాలను సేకరించారు. ఇందులో ఎక్కువ మంది కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారం కొనుగోలు చేస్తుండటమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా పేర్కొన్నారు. అనిశ్చిత పరిస్థితుల్లో విదేశీ కరెన్సీలపై ఆధారపడకుండా తమ నిల్వలను బలపరచుకునేందుకు కేంద్ర బ్యాంకులు పసిడిపై ఎక్కువ దృష్టి పెడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు భవిష్యత్తులో వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉండటం కూడా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్న అంశంగా నిలుస్తోంది. వడ్డీ రేట్లు తగ్గితే వడ్డీ లేని పెట్టుబడులైన బంగారం వంటి ఆస్తులు మరింత ఆకర్షణీయంగా మారతాయి.అంతర్జాతీయ మార్కెట్‌లో ఇప్పటికే బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఈ ఏడాదిలోనే పసిడి ధరలు సుమారు 61 శాతం పెరిగి తొలిసారిగా 4000 డాలర్ల మార్కును దాటాయి. ఈ ప్రభావం భారత మార్కెట్‌పైనా స్పష్టంగా కనిపిస్తోంది. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు 66 రూపాయలు పెరిగి 13,048కి చేరగా, 10 గ్రాముల ధర 1,30,480 రూపాయలుగా నమోదైంది. ఆభరణాల కోసం ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 1,19,600 రూపాయల వద్ద కొనసాగుతోంది.దేశంలోని ప్రధాన నగరాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. హైదరాబాద్, ముంబై నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,30,480 రూపాయలుగా ఉండగా, చెన్నైలో ఇది 1,31,670 రూపాయలతో మరింత ఎక్కువగా ఉంది. ద్రవ్యోల్బణం నుంచి రక్షణ కోసం పెట్టుబడిదారులు పసిడిని ఎంచుకుంటుండటంతో డిమాండ్ మరింత పెరుగుతోంది.మొత్తంగా చూస్తే, బంగారం ఇప్పుడు కేవలం ఆభరణంగా కాకుండా బలమైన పెట్టుబడి సాధనంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు, పెట్టుబడిదారుల విశ్వాసం, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు కలిసి పసిడి ధరలను కొత్త శిఖరాలకు తీసుకువెళ్తున్నాయి. ఈ పరిస్థితులు కొనసాగితే 2026లో బంగారం ధరలు మరింత ఆశ్చర్యకరమైన స్థాయికి చేరే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## స్టార్‌బక్స్ సాంకేతిక బాధ్యతలు ఆనంద్ వరదరాజన్‌కు అప్పగింపు

హైదరాబాద్ డిసెంబర్ 20, 2025 మనగళం : పపంచ ప్రఖ్యాత కాఫీ సంస్థ స్టార్‌బక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్‌గా భారత సంతతికి చెందిన ఆనంద్ వరదరాజన్‌ను నియమించింది. సాంకేతిక రంగంలో దశాబ్దాల అనుభవం కలిగిన ఆయన ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడం, డిజిటల్ వ్యవస్థలను బలోపేతం చేయడం, సరఫరా గొలుసు సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ నియామకం చేసినట్లు సంస్థ తెలిపింది.ఆనంద్ వరదరాజన్ గతంలో 19 సంవత్సరాల పాటు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో పనిచేశారు. అక్కడ గ్లోబల్ గ్రోసరీ వ్యాపార విభాగానికి సాంకేతికత, సరఫరా వ్యవస్థల విభాగాల అధిపతిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు ఒరాకిల్ సంస్థలో కూడా పలు ముఖ్యమైన సాంకేతిక పాత్రల్లో పనిచేశారు. భారీ స్థాయి టెక్నాలజీ మార్పులు, కస్టమర్ అనుభవం మెరుగుదలలో ఆయన పాత్ర ప్రశంసలు పొందింది.విద్యాభ్యాస పరంగా ఆనంద్ దేశంలోని ప్రముఖ ఐఐటీ నుంచి అండర్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత పర్డ్యూ విశ్వవిద్యాలయం, వాషింగ్టన్ విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీలు సాధించారు. సాంకేతిక రంగంలో ఆయనకు ఉన్న విస్తృత అనుభవం స్టార్‌బక్స్‌కు కొత్త దిశ చూపిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. గతంలో ఈ బాధ్యతలు నిర్వర్తించిన డెబ్ హాల్ లెఫెవ్రే సెప్టెంబర్‌లో పదవీవిరమణ చేయడంతో, ఆ స్థానంలో ఆనంద్‌ను




నియమించినట్లు సంస్థ వెల్లడించింది.

## కోటక్ మహీంద్రా బ్యాంక్‌కు ఆర్‌బీఐ జరిమానా..

హైదరాబాద్ డిసెంబర్ 20, 2025 మనగళం ; ప్రైవేట్ రంగ కోటక్ మహీంద్రా బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.61.95 లక్షల జరిమానా విధించింది. బ్యాంకింగ్ నిబంధనలను సక్రమంగా పాటించడంలో విఫలమైనందుకు ఈ చర్య తీసుకున్నట్లు కేంద్ర బ్యాంక్ స్పష్టం చేసింది. బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు, వ్యాపార ప్రతినిధుల వ్యవహారం, క్రెడిట్ సమాచారం సంస్థలకు అందించే వివరాలకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టు ఆర్‌బీఐ తన పరిశీలనలో గుర్తించింది.ఈ వ్యవహారంపై ముందుగా కోటక్ మహీంద్రా బ్యాంక్‌కు నోటీసు జారీ చేసిన ఆర్‌బీఐ, బ్యాంక్ ఇచ్చిన వివరణను పరిశీలించిన అనంతరం తుది నిర్ణయానికి వచ్చింది. ఇప్పటికే బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు ఉన్న కొంతమంది ఖాతాదారుల పేర్లపై అదనంగా మరిన్ని ఖాతాలు తెరిచినట్టు ఆర్‌బీఐ గుర్తించింది. అలాగే వ్యాపార ప్రతినిధులకు అనుమతించని పరిధిలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు వెల్లడించింది. కొంతమంది రుణగ్రహీతలకు సంబంధించిన వివరాలను క్రెడిట్ సమాచారం సంస్థలకు తప్పుగా పంపినట్టు కూడా కేంద్ర బ్యాంక్ పేర్కొంది.

## రూ.60000లోపే ఐఫోన్ 16.. ఏడాది చివర్లో అదిరిపోయే ఆఫర్

హైదరాబాద్ డిసెంబర్ 20, 2025 మనగళం : చాలా రోజులుగా ఐఫోన్ కొనాలనుకుంటున్న వారికి ఇప్పుడు చక్కటి అవకాశం లభించింది. ఆపిల్ విడుదల చేసిన ఐఫోన్ 16పై భారీ తగ్గింపు లభించడంతో రూ.60000లోపే ఈ ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌ను సొంతం చేసుకునే వీలు ఏర్పడింది. గత ఏడాది అత్యంత ప్రజాదరణ పొందిన ఫోన్‌లలో ఒకటిగా నిలిచిన ఐఫోన్ 16 పనితీరు, కెమెరా నాణ్యత, దీర్ఘకాల సాఫ్ట్‌వేర్ మద్దతుతో ఇప్పటికీ వినియోగదారుల తొలి ఎంపికగా కొనసాగుతోంది.ప్రస్తుతం ప్రముఖ ఈకామర్స్ వేదికలో ఐఫోన్ 16 (128 జీబీ నిల్వ సామర్థ్యం) ధర రూ.62999గా ఉంది. ప్రారంభంలో రూ.79900గా ఉన్న ధరతో పోలిస్తే ఇది భారీ తగ్గింపే. అంతేకాదు, ఎస్బీఐ క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపు చేస్తే మరో రూ.4000 వరకు అదనపు తగ్గింపు లభిస్తోంది. దీంతో ఈ ఫోన్‌ను సుమారు రూ.58999కే కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈ ఆఫర్ పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉండటంతో ఆసక్తి ఉన్నవారు ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.ఈ ఫోన్ తెలుపు, నలుపు, అల్ట్రామెరైన్, టీల్, పింక్ వంటి 5 ఆకర్షణీయ రంగుల్లో అందుబాటులో ఉంది. ధర తగ్గింపుతో పాటు రంగుల ఎంపిక ఉండటంతో యువతతో పాటు ప్రీమియం వినియోగదారుల నుంచి మంచి స్పందన వస్తోంది.ఫీచర్ల విషయానికి వస్తే, ఐఫోన్ 16లో 6.1 అంగుళాల సూపర్ రెటినా ఎక్స్‌డీఆర్ ఓఎల్ఈడి డిస్‌ప్లే ఉంది. సిరామిక్ షీల్డ్ రక్షణతో స్క్రీన్ మరింత బలంగా తయారైంది. ఈ ఫోన్‌కు ఆపిల్ ఏ18 చిప్‌సెట్ శక్తినిస్తోంది. 3 నానోమీటర్ సాంకేతికతపై రూపొందిన ఈ ప్రాసెసర్ వేగవంతమైన పనితీరుతో పాటు తక్కువ విద్యుత్ వినియోగానికి పేరుగాంచింది. తాజా ఐఓఎస్ 18తో వచ్చే ఈ ఫోన్‌కు భవిష్యత్‌లో కూడా అప్‌డేట్లు అందనుండటంతో దీర్ఘకాల వినియోగానికి అనుకూలంగా మారింది.కెమెరా విభాగంలో 48 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరాతో డ్యూయల్ రియర్ సెటప్ ఉంది. సెన్సార్ షిఫ్ట్ స్థిరీకరణ సదుపాయం ఉండటంతో తక్కువ వెలుతురు పరిస్థితుల్లో కూడా స్పష్టమైన చిత్రాలు తీసుకోవచ్చు. ముందు భాగంలో 12 మెగాపిక్సెల్ కెమెరా సెల్ఫీలు, వీడియో కాల్స్‌కు ఉపయోగకరంగా ఉంటుంది. బ్యాటరీగా 3561 ఎంఏహెచ్ సామర్థ్యంతో పాటు 25 వాట్ల మాగ్‌సేఫ్ వైర్‌లెస్ ఛార్జింగ్ మద్దతు అందిస్తోంది.మొత్తంగా చూస్తే, రూ.60000లోపే ఐఫోన్ 16 లభించడం అరుదైన అవకాశం. పనితీరు, డిజైన్,




కెమెరా, దీర్ఘకాల మద్దతు అన్నింటినీ కలిపి చూస్తే ఇది ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఉత్తమ డీల్‌లలో ఒకటిగా మారిందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణతో అభివృద్ధికి అవకాశం

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి







మనగళం, కర్నూలు సిటీ : పర్యావరణ పరిరక్షణతో అభివృద్ధికి అవకాశం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో పర్యావరణంలో అవకాశాలు అన్న థీమ్ తో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అధికారులు పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహం వరకు అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్లి అక్కడ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సునయన ఆడిటోరియం ఆవరణలో జాయింట్ కలెక్టర్, డిఆర్వో, అధికారులతో కలిసి కలెక్టర్ చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పర్యావరణంలో అవకాశాలు అనే థీమ్ తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, తడి చెత్త, పొడి చెత్త ను వేరు చేయడం అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా ఈ నెల "పర్యావరణంలో అవకాశాల్లో భాగంగా చెత్త నుండి సంపద ఏ విధంగా తయారుచేయాలి అన్న అంశంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చెత్తను ఎక్కడ అంటే అక్కడ పడవేయకుండా, తడి చెత్త, పొడి చెత్త ను వేరు వేరు చేసి చెత్త సేకరించే సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటిలో ముస్తాబు(విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించడం) కార్యక్రమాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది కర్నూలు జిల్లాలో ప్లాంటేషన్ ఎక్కువగా చేయడం జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఎక్కువగా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇల్లు లేదా కార్యాలయంలో మనం లేని సమయంలో బల్బ్, ఫ్యాన్ లను ఆపివేసి విద్యుత్ ఆదా చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. కారిడార్ లలో శుభ్రంగా లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమలను నిర్వహించి స్వచ్ఛత మీద ప్రజలకి అవగాహన కల్పిస్తున్నామని, కలెక్టరేట్ కార్యాలయాల్లోనే శుభ్రత లేకపోతే ఎలా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. టీ కప్పులను, భోజనం ప్లేట్ లను పడేశారని, కార్యాలయాల కారిడార్ లను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. నేషనల్ హైవే కార్యాలయాన్ని సందర్శించి, అక్కడ ఉన్న ఫైల్స్ అన్నిటిని స్కాన్ చేసి ఈపిటిఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఆదేశించారు. కార్యాలయపు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్పెషల్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ప్రజల నుండి ఎక్కువగా ఏ అంశాల మీద ఫిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో టాయిలెట్స్ సరిగా లేవని, అంగన్వాడీ సెంటర్ లలో కిట్లను సరిగా సరఫరా చేయడం లేదని ప్రజల నుండి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని సిబ్బంది తెలిపారు. ఆ వివరాలను ఈరోజు సాయంత్రం లోపు తనకు పంపించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలను తొలగిస్తే సహించం

– దాదాపు నలభై ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పేదలకు నోటీసులు ఇవ్వడం అన్యాయం
– సీపీఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్





మనగళం, కర్నూలు సిటీ : హంద్రీ నది పరివాహక ప్రాంతాలలో దాదాపు నలభై ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పేదల గుడిసెలను తొలగిస్తే సహించమని సీపీఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయ్ హెచ్చరించారు. హంద్రీ నది వెంట ముజఫర్ నగర్, గంగావతి నగర్, కన్యకా పరమేశ్వరి నగర్, కల్లూరు ప్రాంతాలలో ఏళ్లతరబడి నివాసం ఉంటున్న పేదలను ఖాళీ చేయమని కల్లూరు తహసీల్దారు నోటీసులు ఇవ్వడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ముజఫర్ నగర్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో నిర్వహించిన బాధితుల సమావేశానికి సుధాకరప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ సాయిబాబా మాట్లాడారు. పేదలకు పట్టాలు ఎంజాయ్మెంట్ సర్టిఫికెట్ల ద్వారా మంజూరు చేసిన తహసీల్దార్ మళ్లీ హంద్రీ పోరంబోకు స్థలంలో గృహాలు నిర్మించుకు న్నారనే పేరుతో నోటీసులు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తలు, ల్యాండ్ మాఫియాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి హంద్రీ నది వెంట ప్లాట్ల రూపంలో వ్యాపారం చేస్తున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు నిరుపేదలను గుడిసెలు ఖాళీ చేయమని చెప్పడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇప్పటికైనా పేదలు గుడిసెలను ఖాళీ చేయించాలని ఆలోచనను మానుకోవాలని, లేని పక్షంలో బాధితులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు ఎస్ హుస్సేన్ బాషా, అయ్య స్వామి, వలి బాషా, మధు, మనోహర్, షేక్షావలి, రవి, మౌలాలమ్మ, మరియమ్మ, శ్రీదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 11 నుంచి క్రికెట్ జాతరే..



హైదరాబాద్ డిసెంబర్ 20, 2025 మనగళం : భారత క్రికెట్ జట్టుకు 2025 సంవత్సరం మరపురాని విజయాలతో ముగిసింది. రోహిత్ శర్మ నాయకత్వంలో ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకున్న టీమిండియా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో పాకిస్థాన్‌ను ఓడించి ఆసియా కప్‌ను కూడా దక్కించుకుంది. వన్డేలు, టీ20ల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయాలు సాధించి ఏడాదిని ఘనంగా ముగించిన భారత జట్టు ఇప్పుడు 2026 ఆరంభంలోనే మరో భారీ సవాల్‌కు సిద్ధమవుతోంది.వచ్చే ఏడాది జనవరిలో న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. ఈ పర్యటనలో భాగంగా ఇరు జట్లు 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్‌కు ముందు ఇదే టీమిండియాకు చివరి ద్వైపాక్షిక సిరీస్ కావడంతో, ఈ మ్యాచ్‌లకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే భారత ఆటగాళ్లు నేరుగా ప్రపంచకప్ బరిలోకి దిగనున్నారు.వన్డే సిరీస్ జనవరి 11 నుంచి ప్రారంభం కానుంది. జనవరి 11న వడోదరలోని కొతంబి స్టేడియంలో తొలి వన్డే జరగనుండగా, జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా రెండో వన్డే, జనవరి 18న ఇండోర్‌లో మూడో వన్డే జరుగుతుంది. ఈ మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి.టీ20 సిరీస్ జనవరి 21 నుంచి ఆరంభం కానుంది. నాగ్‌పూర్‌లో తొలి టీ20, జనవరి 23న రాయ్‌పూర్‌లో రెండో మ్యాచ్, జనవరి 25న గువహటిలో మూడో టీ20, జనవరి 28న విశాఖపట్నంలో నాలుగో టీ20, జనవరి 31న తిరువనంతపురంలో ఐదో టీ20 జరగనున్నాయి. ఈ అన్ని టీ20 మ్యాచ్‌లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.సొంత గడ్డపై జరుగుతున్న ఈ సిరీస్‌లో కివీస్‌ను మట్టికరిపించి, అదే ఊపుతో టీ20 ప్రపంచకప్‌లోకి అడుగుపెట్టాలని సూర్య సేన భావిస్తోంది. ముఖ్యంగా విశాఖపట్నం వేదికగా జరగనున్న నాలుగో టీ20పై తెలుగు క్రికెట్ అభిమానుల్లో ఇప్పటికే భారీ ఉత్సాహం నెలకొంది. జనవరి 11 నుంచి క్రికెట్ ప్రేమికులు టీవీలకు అతుక్కుపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# అడిలైడ్‌లో లియాన్ మాయాజాలం..



అడిలైడ్ డిసెంబర్ 20, 2025, మనగళం :యాషెస్ సిరీస్‌ను సమం చేయాలన్న ఇంగ్లండ్ ఆశలకు అడిలైడ్‌లో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే తొలి రెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాకు కనీస స్థాయిలోనూ పోటీ ఇవ్వలేకపోయిన ఇంగ్లండ్ జట్టు, మూడో టెస్టులోనూ అదే తడబాటును కొనసాగిస్తోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 207 పరుగులకే పరిమితమై, ఓటమి అంచున నిలిచింది.ట్రావిస్ హెడ్ 170 పరుగులతో ఆస్ట్రేలియాను బలమైన స్థితిలో నిలిపిన తర్వాత, ప్యాట్ కమిన్స్ 3 వికెట్లతో, నాథన్ లియాన్ 3 వికెట్లతో ఇంగ్లండ్‌పై ఒత్తిడి పెంచారు. ముఖ్యంగా లియాన్ స్పిన్‌కు ఇంగ్లండ్ టాప్ ఆర్డర్ పూర్తిగా కూలిపోయింది. జాక్ క్రాలే 85 పరుగులతో కాస్త పోరాడినా, అతడిని ఔట్ చేయడంతో ఇంగ్లండ్ ఆశలకు గట్టి దెబ్బ తగిలింది. జో రూట్ 39, హ్యారీ బ్రూక్ 30 పరుగుల వద్ద పెవిలియన్ చేరగా, బెన్ స్టోక్స్ కేవలం 5 పరుగులకే వెనుదిరిగాడు.ఆఖరి సెషన్‌లో జేమీ స్మిత్ 2 పరుగులతో, విల్ జాక్స్ 11 పరుగులతో వికెట్ కాపాడుతూ నిలబడ్డారు. అయితే ఇంగ్లండ్ గెలవాలంటే ఇంకా 228 పరుగులు చేయాల్సి ఉంది. చివరి రోజు ఈ ఇద్దరూ అసాధారణ ఇన్నింగ్స్‌లు ఆడితే తప్ప ఫలితం మారే అవకాశాలు కనిపించడం లేదు. తొలి సెషన్‌లోనే వికెట్లు పడితే, టెయిల్ ఎండర్లను కమిన్స్, లియాన్ చుట్టేయడం ఖాయంగా కనిపిస్తోంది.తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ 5 వికెట్లు తీసి ఆస్ట్రేలియాను 371 పరుగులకే కట్టడి చేసినప్పటికీ, బ్యాటర్ల వైఫల్యం కారణంగా ఇంగ్లండ్ మ్యాచ్‌పై పట్టును కోల్పోయింది. అడిలైడ్ టెస్టులో లియాన్ మాయాజాలంతో ఆస్ట్రేలియా సిరీస్‌లో ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది.

# కెమెరామన్‌కు తగిలిన పాండ్యా సిక్సర్..



అహ్మదాబాద్ డిసెంబర్ 20, 2025 మనగళం :దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అభిమానులను ఉర్రూతలూగించాడు. బ్యాటింగ్‌కు దిగిన వెంటనే తొలి బంతినే భారీ సిక్సర్‌గా మలిచిన పాండ్యా, ఆ మ్యాచ్‌లో సఫారీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అయితే ఆయన కొట్టిన ఒక బలమైన సిక్సర్ అనుకోని సంఘటనకు కారణమైంది.మిడాఫ్ మీదుగా దూసుకెళ్లిన ఆ బంతి, గ్రౌండ్ చివర డగౌట్ పక్కన మ్యాచ్‌ను చిత్రీకరిస్తున్న కెమెరామన్ ఎడమ భుజానికి బలంగా తాకింది. తీవ్ర నొప్పితో బాధపడిన అతని కారణంగా కాసేపు ఆటను నిలిపివేశారు. వెంటనే వైద్య సిబ్బంది వచ్చి చికిత్స అందించడంతో మ్యాచ్ తిరిగి ప్రారంభమైంది.మ్యాచ్ ముగిసిన తర్వాత హార్దిక్ పాండ్యా ఆ కెమెరామన్ వద్దకు వెళ్లి అతని భుజాన్ని స్వయంగా పరిశీలించాడు. అనంతరం అతడిని ఆప్యాయంగా హత్తుకుని, గాయమైన ప్రదేశంపై ఐస్ ప్యాక్ పెట్టాడు. ఈ చిన్న కానీ హృదయాన్ని తాకే చర్యకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తన ఆటతోనే కాదు, మానవత్వంతోనూ అందరి మనసులు గెలుచుకున్నాడని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.